ఎండిపోయిన పంటను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకుల బృందం

## పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- బీఆర్ఎస్ నాయకుల బృందం
- ఎండిన వరి పంటల పరిశీలన
- రూ.50వేలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్

గోవిందరావుపేట, అక్టోబర్ 15 : మండలంలోని శ్రీపతి కాల్వ కింద వరి పంట ఎండిపోవడానికి ప్రభుత్వం, అధికారులే కారణమని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. శ్రీపతి కాల్వ కింద ఉన్న మండలంలోని గాంధీనగర్, మొద్దులగూడెం గ్రామాల్లో సక్రమంగా నీరు అందక ఎండిపోయిన వరి పంట పొలాలను బీఆర్ఎస్ నాయకుల బృందం మంగళవారం పరిశీలించింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రధానమైన లక్నవరం సరస్సు కింద ఉన్న శ్రీపతి కాల్వ పరిధిలోని సుమారు 100 ఎకరాల వరి పైరు ఎండిపోయిందని అన్నారు. సమయానికి కాల్వకు పడిన గండ్లను అధికారులు పూడ్చకపోవడం వలనే ఈ పరిస్థితి ఎదురై రైతులు గోస పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయశాఖ అధికారులు సమగ్ర సర్వే జరిపి ప్రభుత్వానికి నివేదిక అందించాలని కోరారు. ఎండిపోయిన పంటకు ఎకరానికి రూ.50వేలు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఇప్పటికైనా కాల్వల గండ్లకు మరమ్మతులు చేసి రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. లేదంటే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, రైతులు ఉన్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల కట్టడి

సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న డీఎస్పీ

చిట్యాల, అక్టోబర్ 15 : నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని డీఎస్పీ సంపత్ రావు అన్నారు. మంగళవారం చల్లగరిగెలో చిట్యాల పోలీసుల ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారంతో ఏర్పాటు చేసిన 20 కమ్యూనిటీ సీసీ కెమెరాలను సీఐ మల్లేశ్‌యాదవ్‌తో కలిసి డీఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరాల నియంత్రణ, శాంతి భద్రతలు కాపాడేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన వారిని డీఎస్పీ అభినందించారు. అనంతరం ఆస్కార్ అవార్డు గ్రహీత, ప్రముఖ సినీ గేయ రచయిత చంద్రబోస్ స్వగ్రామం చల్లగరిగెలో నిర్మించిన ఆస్కార్ గ్రంథాలయాన్ని సందర్శించారు. కార్యక్రమంలో ఎస్సై శ్రావణ్ కుమార్, శిక్షణ ఎస్సైలు మహేశ్, రాజశేఖర్, పోలీసు సిబ్బంది నవీన్, సందీప్, నాగరాజు, నాయకులు కర్రె అశోక్‌రెడ్డి, నోముల నాగరాజు, ఆకుల సుధాకర్, బండి రాజు, పర్వతాలు, తడక కుమార్ పాల్గొన్నారు.

## బాలికలు చదువులో రాణించాలి

భూపాలపల్లి జిల్లా సంక్షేమ అధికారి చిన్నయ్య

అవగాహన కల్పిస్తున్న జిల్లా సంక్షేమ అధికారి చిన్నయ్య

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 15 : బాలికలు చదువులో రాణించాలని జిల్లా సంక్షేమ అధికారి చిన్నయ్య అన్నారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా మంగళవారం 'బేటి బచావో – బేటీ పడావో' కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి పట్టణంలోని సుభాష్‌కాలనీ అంగన్‌వాడీ సెంటర్లో ఆడపిల్లలపై వివక్ష త, హింస, బాల్యవివాహాల వల్ల జరిగే నష్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా చిన్నయ్య హాజరై మాట్లాడారు. సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర గొప్పదన్నారు. చిన్న వయసులో నే పెళ్లిళ్లు చేయొద్దన్నారు. 18 ఏండ్ల లోపు పిల్లలకు ఏమైనా సమస్యలు ఉంటే 1098 నంబర్‌ని సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ అనూష, అ కౌంటెంట్ సురేశ్, సూపర్‌వైజర్స్ అరుణ, రజిత, చైల్డ్ హెల్ప్ లైన్ కో–ఆర్డినేటర్ తిరుపతి, కేస్ వర్కర్స్ కళావతి, సాయిరాం, అంగన్‌వాడీ టీచర్ వసంత పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ఫోన్ల అప్పగింత

చిట్యాల, అక్టోబర్ 15 : మండలకేంద్రానికి చెందిన టేకు లక్ష్మయ్య, ముచినిపర్తి గ్రామానికి చెందిన గుండెవేటి రాజిరెడ్డి ఇటీవల సెల్‌ఫోన్లు పోగొట్టుకున్నారు. వారు వేర్వేరుగా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాగా, సీఈఐఆర్ సిస్టం ద్వారా శోధించి మంగళవారం బాధితులకు ఎస్సై శ్రావణ్‌కుమార్ సెల్‌ఫోన్లు అప్పగించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED HOSPITAL STAFF

jobs Apply Now!

★PHARMACY BOYS (మందుల షాపు), OT BOYS (ఆపరేషన్ థియేటర్), SUPERVISIORS (Administrators) & LAB TECHNICIANS కావలెను. సంప్ర : గార్డియన్ హాస్పిటల్, వరంగల్. 2 to 4 PM.
NTW-0436

LOST OF PASSPORT
★I MOHAMMED AMEENUDDIN S/o MOHAMMED MOINUDDIN, I have lost my PASSPORT No. A4762484, while shifting my house from Reddy colony to Kumarpally on 14-06-2024 if any one see my passport please inform R/o. H.No. 4-4-58, Kumarpally, hanamkonda, 506001.,Telangana.
NTW-000

CHANGE OF NAME
I, ABDUL MASOOD S/o ABDUL HUSSAIN Residing at H.No. 15-2-368/1, Rangampet, Hanumakonda, Warangal declare that Changed my name from ABDUL MASOOD to ABDUL MASOOD MOHD.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

# పత్తి కొనుగోళ్లకు ఏర్పాట్లు పూర్తి చేయండి

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 15 : పత్తి కొనుగోళ్లకు ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ రాహుల్‌శర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీవోసీ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో పత్తి కొనుగోలుపై మార్కెటింగ్, సహకార, సీసీఐ, పోలీస్, అగ్నిమాపక, వ్యవసాయ, కాటన్ మిల్లుల యజమానులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి కొనుగోలు సీజన్ ప్రారంభమవుతున్నదని, సీసీఐ ద్వారా కొనుగోలు చేసేందుకు సిద్ధం కావాలన్నారు. జిల్లాలో 93 వేల ఎకరాల్లో పత్తి పంట సాగవుతున్నదన్నారు. రైతులు విక్రయాలు చేసేందుకు జిల్లాలోని ఐదు మిల్లులకు ట్యాగింగ్ చేయాలని, కొనుగోలు చేసిన పత్తి నిల్వ ఉంచేందుకు గోదాములను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ నెల 25 వరకు పత్తి కొనుగోళ్లు ప్రారంభించాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో స్థానిక పోలీస్ అధికారుల నంబర్లు, అత్యవసర నంబర్లు ఏర్పాటు చేయాలన్నారు. తూనికలు కొలతల శాఖ ద్వారా ప్రతి కొనుగోలు కేంద్రంలో కాంటాలకు స్టాంపింగ్ చేయాలని ఆదేశించారు. గోదాములు, మిల్లుల వద్ద అగ్నిమాపక శాఖ ద్వారా పటిష్ఠ చర్యలు చేపట్టాలన్నారు. కోటలీ(cotally) యాప్‌ను రైతులు డౌన్‌లోడ్ చేసుకోవాలని, ఖాతాల్లో డబ్బులు జమ ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చని వివరించారు. మద్దతు ధర క్వింటాకు రూ.7,521 ప్రకటించినట్లు తెలిపారు. యాప్‌పై వ్యవసాయ శాఖ, పంచాయతీ కార్యదర్శులు గ్రామ స్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి కనక శేఖర్, సహకార అధికారి వాల్యానాయక్, తూనికలు కొలతలు శాఖ అధికారి శ్రీలత పాల్గొన్నారు.

మహిళలకు పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

## 'ఆరోగ్య మహిళ' కేంద్రంలో వైద్య పరీక్షలు

వెంకటాపురం(నూగూరు), అక్టోబర్ 15 : మండలకేంద్రంలోని ఆరోగ్య మహిళా కేంద్రంలో వైద్యాధికారి స్నేహ మహిళలకు మంగళవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె 24మంది మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం వారి వద్ద నుంచి రక్తనమూనాలను సేకరించి ములుగు ప్రభుత్వ దవాఖానకు పంపించారు. అదేవిధంగా మండల పరిధిలోని నూగూరు, మంగవాయి, వీరభద్రవరం, శివాపురం గ్రామాల్లో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ శిబిరాల్లో వైద్యాధికారులు అశీశ్, సోహెల్, పవన్, వైద్య సిబ్బంది ఉన్నారు.

## పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని శిక్షించాలి

చిట్యాల, అక్టోబర్ 15 : మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని అంబేద్కర్ యువజన సంఘం జిల్లా సాంస్కృతిక కార్యదర్శి జన్ని యుగేందర్ అధికారులను కోరారు. మంగళవారం మండలకేంద్రంలోని ప్రధాన రహదారి వద్ద మండల అధ్యక్షుడు సరిగొమ్ముల రాజేందర్ అధ్యక్షతన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యుగేందర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా దేశాయిపేటలో పూలే విగ్రహాన్ని ధ్వంసం సిగ్గు చేటన్నారు. కార్యక్రమంలో ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోల్కొండ సురేశ్, బొడ్డు ప్రభాకర్, మండల సహాయ కార్యదర్శి కనకం తిరుపతి, బొట్ల ఆనందం, నాయకులు నేరేళ్ల సమ్మయ్య, వికలాంగుల సంక్షేమ సంఘం నాయకులు రమేశ్, రవి, పోషయ్య పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కమిటీలు రాజ్యాంగ విరుద్ధం

మంగపేట, అక్టోబర్ 15 : 5వ షెడ్యూల్డ్ ప్రాంతంలో ప్రస్తుతం వేయబోతున్న ఇందిరమ్మ కమిటీలు రాజ్యాంగ విరుద్ధమని ఆదివాసీ హక్కుల పోరాట సమితి(తుడుందెబ్బ) మండల అధ్యక్షుడు డబ్బుల ముత్యాలరావు అన్నారు. ఈ మేరకు మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ప్రాంతంలో ఇటీవల ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం పంచాయతీ స్థాయిలో కమిటీల ఏర్పాటుకు ఇచ్చిన జీవో 33చెల్లదని తెలిపారు. ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక కోసం పెసా కమిటీల ద్వారా గ్రామసభలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వం గిరిజన చట్టాలు, హక్కులు కాలరాస్తే సహించేది లేదని తేల్చి చెప్పారు. సమావేశంలో పలువురు గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

కృష్ణకాలనీ/ భూపాలపల్లి రూరల్ అక్టోబర్ 15 : పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ భూపాలపల్లి పట్టణ కార్యదర్శి చంద్రగిరి శంకర్, ఏఐఎస్ఎ జిల్లా కార్యదర్శి శీలపాక నరేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం వారు ఆర్డీవో మంగీలాల్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు మొత్తం విడుదత చేస్తామని చెప్పి పది నెలలైనా ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ, పీజీ కళాశాలల బంద్‌కు పిలుపునిచ్చినా ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా స్పందించి బకాయిలు విడుదల చేయాలని, లేకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

## సితార ఫ్యామిలీ రెస్టారెంట్‌పై ఫిర్యాదు

కృష్ణకాలనీ, అక్టోబర్ 15 : జిల్లా కేంద్రంలోని సితార ఫ్యామిలీ రెస్టారెంట్‌లో ప్రజలకు కుళ్లిన ఆహార పదార్థాలు పెడుతున్నారని, నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని కాళేశ్వరం మాజీ ఎంపీటీసీ రేవెల్లి మమత నాగరాజు దంపతులు మంగళవారం జిల్లా ఆహార భద్రత అధికారి రోహిత్‌కు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ దంపతులు మాట్లాడుతూ బిర్యానీ తినడానికి సోమవారం రెస్టారెంట్‌కు వెళ్లి ఆర్డర్ చేయగా సిబ్బంది తెచ్చిన బిర్యానిలో సూప్ (కర్రి) పూర్తిగా కుళ్లినవాసన వచ్చిందన్నారు. ఈ విషయం సిబ్బందికి చెప్పి వేరే తీసుకురావాలని కోరగా తమపైన రెస్టారెంట్ యజమాని దురుసుగా ప్రవర్తిస్తూ, ఒక్కసారే ఇస్తామని, తింటే తినండి లేకుంటే వెళ్లిపోండి అని దురుసుగా మాట్లాడి తమ పరువుకు భంగం కలిగించాడన్నారు. రెస్టారెంట్‌లో కుళ్లిన ఆహార పదార్థాలు వండుతున్నారని ఆరోపించారు. అంతేకాకుండా ప్రజలకు నార్మల్ బాటిళ్లు ఇవ్వకుండా తమ రెస్టారెంట్ లోగోతో ఉన్న వాటర్ బాటిళ్లు ఇచ్చి సొమ్ము చేసుకుంటున్నారని తెలిపారు. ప్రజలను మోసం చేస్తున్న రెస్టారెంట్ యజమానిపై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

## సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్‌గా మురళీమోహన్

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 15 : భూపాలపల్లి సింగరేణి ఏరియా సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్‌గా సిల్వరి మురళి మోహన్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన గతంలో శ్రీరాంపూర్ ఏరియాలో సెక్యూరిటీ ఆఫీసర్‌గా పని చేశారు.

## పుస్తకాలు అందుబాటులో ఉంచాలి

భూపాలపల్లి అదనపు కలెక్టర్ విజయలక్ష్మి

కృష్ణకాలనీ, అక్టోబర్ 15 : గ్రంథాలయాల్లోకి వచ్చే పాఠకులకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉంచాలని అదనపు కలెక్టర్ విజయలక్ష్మి గ్రంథపాలకులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని ఆమె తనిఖీ చేశారు. భూపాలపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో నూతన గ్రంథాలయ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ గ్రంథాలయాల్లో పాఠకులు కోరిన పుస్తకాలు, మ్యాగ్జిన్స్, దినపత్రికలు తెప్పించాలన్నారు. గ్రంథాలయాలు మనుగడలో ఉండాలంటే కొత్త సభ్యులు చేరాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు గ్రంథపాలకులు తగిన చర్య తీసుకోవాలని ఆదేశించారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న గ్రంథాలయాలను ఉచిత భవనాల్లోకి మార్చేలా చర్యలు తీసుకోవాలని జిల్లా గ్రంథాలయ కార్యదర్శి శ్రీలతకు సూచించారు. జిల్లా గ్రంథాలయ సిబ్బంది టీ చంద్రమౌళి, ఈ శారద, పీ రవీందర్, బుర్ర రాకేశ్, కుమ్మరి మంజూల పాల్గొన్నారు.

## కలాంకు ఘన నివాళి

కలాం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రాజమహ్మద్

చిట్యాల/ మహదేవపూర్, అక్టోబర్ 16 : భారత మాజీ రాష్ట్రపతి, భారత రత్న అవార్డు గ్రహీత ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు మండలకేంద్రంలోని హైస్కూల్, మోడల్ స్కూల్‌లో మంగళవారం ఘనంగా జరిగాయి. కరస్పాండెంట్ ఎండీ రాజమహ్మద్, ప్రిన్సిపాల్ మహేశ్ వేర్వేరుగా పాఠశాలలో కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రంలోనిరుపేద కుటుంబంలో జన్మించిన అబ్దుల్ కలాం భారత అణు రంగంలో అత్యున్నతస్థాయికి చేరి అనేక సేవలు అందించిన గొప్ప శాస్త్రవేత్త అన్నారు. అలాగే ఆయన రాష్ట్రపతిగా దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్, వెంకటేశ్వర్లు, ధనలక్ష్మి, వాణి, సమీరా నిషాత్, జ్యోత్స్నాదేవి, రాజు, శివవీరప్రసాద్, దివ్య, నర్మద పాల్గొన్నారు. మహదేవపూర్ మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అబ్దుల్ కలాం చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నర్సయ్య, వైస్ ప్రిన్సిపల్ ప్రసాద్, అధ్యాపకులు పిన్నయ్య, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి

జిల్లా పశు వైద్యాధికారి కుమారస్వామి

గణపురం/ మహదేవపూర్, అక్టోబర్ 15 : రైతులందరూ పశువులకు గాలికుంటు నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి కుమారస్వామి అన్నారు. మంగళవారం మండలంలోని చెల్పూర్ పశువైద్యశాల ఆవరణలో గ్రామంలోని 128 పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. అనంతరం కుమారస్వామి మాట్లాడుతూ మంగళవారం నుంచి నెల రోజులపాటు అన్ని గ్రామాల్లో ఉచిత గాలికుంటు నివారణ టీకాలు వేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ గోపాల కృష్ణమూర్తి, మండల వైద్యాధికారులు ముల్కల శ్రీకాంత్‌రెడ్డి,బాలకృష్ణ, గోపాల మిత్రలు ముదురుకోళ్ల విద్యాసాగర్, దేవేంద్రాచారి, రాజిరెడ్డి పాల్గొన్నారు. అలాగే మహదేవపూర్ మండలకేంద్రం, సూరారం గ్రామంలో పశువులకు గాలి కుంటు నివారణ టీకా వేశారు. కార్యక్రమంలో పశు వైద్యుడు రాజాబాపు, వీఏలు కల్యాణ్‌కుమార్, నాగభూషణం, సిబ్బంది లక్ష్మణ్, లావణ్య, గోపాలమిత్ర రాజబాబు, గ్రామ కార్యదర్శి అంజలిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఐదేళ్ల చిన్నారి మృతి

మేడిపెల్లి ఉక్కులు (ఫైల్)

టేకుమట్ల, అక్టోబర్15 : మండలంలోని పంగిడిపల్లి గ్రామానికి చెందిన మేడిపెల్లి ఉక్కులు (5) మంగళవారం గుండెపోటుతో మృతి చెందింది. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన మేడిపెల్లి రాజు–జమున దంపతులు తమ బాబు, పాపతో కలి సి జమ్మికుంటలో ఉంటున్నారు. దసరా పండుగకు సొంతూరుకు వచ్చి కుటుంబ సభ్యులతో ఆనందంగా గడిపి సోమవారం తిరిగి వెళ్లారు. మంగళవారం ఉద యం పాఠశాలకు వెళ్లే క్రమంలో పాలు తాగిన ఉక్కు లు కండ్లు తిరుగుతున్నాయని చెప్పడంతో తల్లిదండ్రులు జమ్మికుంటలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లగా పరీక్షించిన వైద్యులు హనుమకొండకు వెళ్లాలని సూచించారు. దీంతో అక్కడ వైద్యులకు చూపించగా అప్పటికే పాప గుండె పోటుతో మృతి చెందిందని చెప్పారన్నారు. ఈ విషయమై వెలిశాల పీహెచ్‌సీ వైద్యురాలు ఆశాజ్యోతిని వివరణ కోరగా.. పాపకి చిన్నప్పటి నుంచే గుండెకు సంబంధించిన సమస్య ఉండొచ్చని, తల్లిదండ్రులు గమనించక మృతి చెంది ఉంటుందని తెలిపారు. క్రితం రోజు వరకు తమతో ఆడుకున్న చిన్నారి మృతదేహాన్ని చూసి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరు పెట్టుకున్నారు.

## కేంద్ర పథకాల పనుల పరిశీలన

మంగపేట, అక్టోబర్ 15 : మండలంలోని నర్సింహసాగర్, చెరుపల్లి గ్రామాల్లో మంగళవారం నేషనల్ లెవల్ మానిటరింగ్ టీంకు చెందిన నటరాజన్, అఖిల్ బృందం పర్యటించి, కేంద్ర పథకాల పనుల అమలు తీరును పరిశీలించారు. ఈ రెండు గ్రామ పంచాయతీలను ఎంచుకున్న అధికారులు గ్రామాల్లో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన వివిధ పనులను క్షేత్రస్థాయిలో చూసి రికార్డుల్లో పేర్కొన్న ప్రకారం ఆ పనులు జరిగాయా..? అని పరిశీలించారు. అనంతరం పింఛన్లు తీసుకుంటున్న పలువురు లబ్ధిదారులతో మాట్లాడారు. ప్రతి నెలా పింఛను సక్రమంగా అందుతున్నదా..? పంపిణీలో ఏమైనా సమస్యలున్నాయా..? అని అడిగి తెలుసుకున్నారు. సెంట్రల్ అధికారుల వెంట ఈజీఎస్ ఏపీడీ వెంకటనారాయణ, సెర్ప్ ఏపీడీ వేణు, ఎంపీడీవో భద్రు, ఎంపీవోలు అంకూస్, శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది ఉన్నారు.

## ట్రైబల్ అడ్వయిజరీ కమిటీ ఏర్పాటుకు ప్రతిపాదనలు

- త్వరలో పాలక మండలి సమావేశం
- ఐటీడీఏ పీవో చిత్రమిశ్రా

ఏటూరునాగారం, అక్టోబర్ 15 : ఏటూరునాగారం ఐటీడీఏలో ట్రైబల్ అడ్వయిజరీ కమిటీ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించినట్లు పీవో చిత్రామిశ్రా తెలిపారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఇతర ఐటీడీఏల్లో ట్రైబల్ అడ్వయిజరీ కమిటీ ఉన్నట్లు తెలుస్తున్నదని, ఇక్కడ మాత్రం లేదన్నారు. ఇటీవల ఆదివాసీ సంఘాల ప్రతినిధులు కూడా అడ్వయిజరీ కమిటీ ఏర్పాటు చేయాలని కోరగా ప్రతిపాదనలు పంపించినట్లు చెప్పారు. పాలకమండలి సమావేశం కూడా త్వరలో నిర్వహించనున్నట్లు తెలిపారు. 2019లో పాలక మండలి సమావేశం నిర్వహించారని, కరోనా, ఎన్నికలు, తదితర కారణాలతో సమావేశం పెండింగ్‌లో పడినట్లు తెలుస్తుందన్నారు. త్వరలోనే తేదీ ప్రకటిస్తామని చెప్పారు. ప్రధానంగా ఐటీడీఏ ద్వారా విద్య, వైద్యం, ఇంజినీరింగ్ శాఖపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు వివరించారు. విద్యా విభాగంలో చిన్నచిన్న సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గతంలో నిధులు కేటాయింపు గిరిజన సంక్షేమశాఖకు ఉండగా ప్రస్తుతం ఐటీడీఏ పీవోకు వస్తున్నాయన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే ప్రతి పాఠశాలకు రూ. 25వేలు చొప్పున కేటాయించి మౌలిక వసతులు కల్పించినట్లు తెలిపారు. పాఠశాలల్లో చదువుకుని ఐఐటీ, ఎంబీబీఎస్‌లో సీటు పొందిన వారిని ఐటీడీఏ ద్వారా ప్రోత్సహించనున్నట్లు చెప్పారు. గిరి వికాస్ స్కీం కింద దరఖాస్తులు ఎక్కువగా వస్తున్నాయని సీఆర్‌డీ ద్వారా డీఆర్‌డీఏలకు నిధులు విడుదల అవుతున్నట్లు తెలిపారు. వీటి కోసం ప్రతిపాదనలు పంపిస్తున్నట్లు తెలిపారు. గతంలో పలు చోట్ల వేసిన వ్యవసాయ బోర్లకు మోటర్లు ఇవ్వకపోవడం, కరెంటు కనెక్షన్ లేకపోవడం లాంటి విషయాన్ని విలేకరులు పీవో దృష్టికి తీసుకెళ్లగా పరిశీలించనున్నట్లు పేర్కొన్నారు. ఎకనామికల్ సపోర్టు స్కీం ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్నాయని వాటిని క్రమబద్ధీకరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వైద్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, ప్రభుత్వ వైద్యశాలల్లో స్కానింగ్ మిషన్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు.

## పదోన్నతులు కల్పించాలి

గణపురం, అక్టోబర్ 15 : చెల్పూర్‌లోని కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌లో వివిధ విభాగాల్లో విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులు, కార్మికుల సీనియార్టీ జాబితా ప్రకటించి పదోన్నతు లు కల్పించాలని చీఫ్ ఇంజినీర్ చిత్తప్రగడ శ్రీ ప్రకాశ్‌కు మంగళవారం వినతి పత్రం అందజేశారు. అంతకుముందు సీఈగా బాధ్యతలు చేపట్టిన ఆయనను తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం హెచ్–58 యూనియన్ జెన్ కో అధ్యక్షుడు ఎలకంటి రఘోత్తం ఆధ్వర్యం లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఓఅండ్ ఎం కార్మికుల పదోన్నతులు కల్పించేందుకు డీ పీసీ కండక్ట్, ఆర్టిజన్ కార్మికులకు యూనిఫాం, రెయిన్ కోట్, సీనియారిటీ జాబితా వంటి ప లు సమస్యలు త్వరగా పరిష్కరించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. తన వంతు సహకారం అందిస్తానని సీఈ హామీ ఇచ్చినట్లు యూనియన్ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో టీఆర్వీకేఎస్ రాష్ట్ర నాయకుడు, కేటీపీపీ రీజినల్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు లిం గంపెల్లి రాజేశ్వర్‌రావు, మల్లిక్, నాయకులు, సభ్యులు, ఆర్టిజన్ కార్మికులు పాల్గొన్నారు.

## అక్రమ వసూళ్లకు పాల్పడిన ఇద్దరిపై కేసు

వెంకటాపురం(నూగూరు), అక్టోబర్ 15 : మండలకేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ కాంప్లెక్స్‌లు తమవేనంటూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వ్యక్తులపై మంగళవారం పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై తిరుపతిరావు తెలిపిన వివరాల ప్రకారం.. మండలకేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ కాంప్లెక్స్ తమదేనంటూ కాంప్లెక్స్‌లో అద్దె ఉంటున్న వ్యక్తుల వద్ద నుంచి రూ.2లక్షల 43వేలు అక్రమంగా వసూళ్లకు పాల్పడ్డారని తెలిపారు. ఈ విషయంపై భద్రాచలం ఆర్టీసీ అధికారులు చేసిన ఫిర్యాదు మేరకు ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. వారిలో నిఖ